## రాజీవ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయస్య స్నాతకోత్సవ సమయే స్నాతకేభ్యః గుర్వనుశాసనమ్

(తైత్తరీయ సంహిత శిక్షావల్లి 11 వ అనువాకం)

వేద మనూచ్యాచార్యోన్తేవాసిన మనుశాస్తి.

సత్యం వద. ధర్మం చర. స్వాధ్యాయాన్మా ప్రమదః. ఆచార్యాయ ప్రియం ధన మాహృత్య, ప్రజాతంతుం మా వ్యవచ్ఛేత్సీః. సత్యాన్న ప్రమదితవ్యం. ధర్మాన్న ప్రమదితవ్యం. కుశలాన్న ప్రమదితవ్యం. భూత్యై న ప్రమదితవ్యం. స్వాధ్యాయ ప్రవచనాభ్యాం న ప్రమదితవ్యం. దేవపితృకార్యాభ్యాం న ప్రమదితవ్యం. మాతృదేవో భవ. పితృదేవో భవ. ఆచార్యదేవో భవ. అతిథిదేవో భవ.

యాన్యనవద్యాని కర్మాణి తాని సేవితవ్యాని నో ఇతరాణి.

యాన్యస్మాకం సుచరితాని తాని త్వయోపాస్యాని నో ఇతరాణి.

---

### తెలుగు అనువాదం

వేదపాఠం చెప్పిన తర్వాత ఆచార్యుడు శిష్యులను ఈ విధంగా ఆదేశిస్తున్నాడు.

సత్యాన్నే పలుకు. ధర్మం ఆచరించు. నీ విద్యాభ్యాసం విషయంలో ఏమరుపాటు వహించకు. అంటే నిరంతరం చదువుతు ఉండు అని. ఆచార్యుడు కోరిన ధనం ఇచ్చి, తరువాత వివాహవిధిని ఆచరించు. దానిని విచ్ఛిన్నం చేయకు. సత్యం విషయంలో ఏమరుపాటు వహించకు. ధర్మం విషయంలో ఏమరుపాటు వహించకు. నైపుణ్యాలను సాధించే విషయంలో ఏమరుపాటు వహించకు. సంపదనూ కీర్తినీ సంపాదించటంలో ఏమరుపాటు వహించకు. చదవడంలోనూ బోధిచడంలోనూ ఏమరుపాటు వహించకు. దేవపితృకార్యాలలో ఏమరుపాటు వహించకు. తల్లి దేవతగా కలవాడివి కమ్ము. అంటే తల్లిని దేవతగా భావించు. తండ్రి దేవతగా కలవాడివి కమ్ము. అంటే తండ్రిని దేవతగా భావించు. ఆచార్యుడు దేవతగా కలవాడివి కమ్ము. అంటే ఆచార్యుడిని దేవతగా భావించు. అతిథి దేవతగా కలవాడివి కమ్ము. అంటే అతిథిని దేవతగా భావించు.

నిందింప తగని పనులనే చెయ్యి. ఇతరమైన పనులు చేయవద్దు. మాలో ఉన్న మంచి గుణాలనే స్వీకరించు. ఇతరమైనవి అంటే ఒకవేళ చెడ్డగుణాలేమైనా గురువులలో ఉంటే వాటిని స్వీకరించవద్దు. అని.

***